19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 26 ఏప్రిల్ 2025 | పేజీలు : 8

### భూ భారతి కొత్త ఆర్ ఓ.ఆర్ చట్టం అవగాహన

## సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,25 :** శుక్రవారం 25 ఏప్రిల్ 2025 కోరుట్ల మండలంలోని అష్టలక్ష్మి టెంపుల్ ఆదర్శ్ నగర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం గురించి మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా బైనామ మోటివేషన్ రిజిస్ట్రేషన్ విరసత్తులు వివిధ రకాల పెండింగ్ పనుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, కోరుట్ల తహసిల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ వివిధ గ్రామాల ప్రజలు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## "అగ్గి "లా"భగ్గు"మంటున్న ఎండలు




- జగిత్యాల జిల్లాకు రెడ్అలర్ట్
- 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు
- వాతావరణ శాఖ,అధికారుల హెచ్చరిక

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 25 :** ఉత్తర తెలంగాణ లో దంచి కొడుతున్న ఎండలతో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తుండగా,శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలు నమోదు కావడంతో జగిత్యాల, పెద్దపల్లి ప్రాంతాల్లో రెడ్ అలర్ట్, మిగతా ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ ను వాతావరణ శాఖ ప్రకటించింది. గోదావరి తీర ప్రాంతాల్లో ఎండవేడి అగ్గి కురుస్తున్నట్లుంది. ఇంటిలోపల కూలర్లు,ఏసీ లు పనిచేయడం లేదంటే ఎండ తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిప్పులు కురుస్తున్న ఎండలను దృష్టిలోపెట్టుకొని అత్యవసరం ఉంటేతప్ప బయటకు రావద్దని , ఇంటిలోనేఉంటు వడదెబ్బకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మంచినీటి తోపాటు, చెరుకురసం,కొబ్బరి నీరు, మజ్జిగ తదితర చల్లటి

2లో

## భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 :** నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేక పోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక..ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించి నట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని..ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్,చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ,ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్‌కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్,ఆర్డిఓలకు అప్పగించిం దన్నారు.

2లో

### మలేరియా నిర్మూలనలో

## ప్రజలు భాగస్వామ్యులు కావాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎల్లారెడ్డిపేట సిహెచ్సీ ఆవరణలో మలేరియా దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 :** జిల్లాలో మలేరియాను సమూలంగా నిర్మూలించే ప్రక్రియలలో ప్రజలుఅందరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలనపై ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై, అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ, వైద్య సదుపాయం, వైద్యం అందించే విధానం తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. జిల్లాలో గతేడాది మలేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు. దీనిలో భాగస్వామ్యులైన వైద్యులు, సిబ్బంది, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ ఇవే ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్యులు, సిబ్బంది తమ

2లో

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,ఏప్రిల్ 25 :** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామం పి ఎ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి వేగవంతం చేయాలని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచనలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అన్నారు. అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుంద నీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. కోరుట్ల మండలంలోని కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ ఫారుక్ ఎంపీడీవో రామకృష్ణ, కమిషనర్ మారుతి ప్రసాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 25 :** మెట్టుపల్లి పట్టణంలోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ నిరుపేదలకు మెట్పల్లి పట్టణానికి చెందిన ప్రజా కలం దినపత్రిక విలేకరి మహమ్మద్ అజీమ్ పెళ్లిరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బురం సంజీవ్,క్యాషియర్ మక్స్ ద్ తదితరులు పాల్గొన్నారు.

## "అగ్గి "లా"భగ్గు"మంటున్న ఎండలు

**మొదటి పేజీ తరువాయి...** పానీయాలు సేవించాలని, వేడికి డిహైడ్రేషన్ అయ్యే ప్రమాదం ఉండడంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వడదెబ్బలాంటి ప్రమాదంపొంచి ఉంటే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర సిబ్బందిని సంప్రదించాల ని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత అధికారులు నిప్పుల కొలిమిలా తయారైన ఎండ వేడి మిని దృష్టిలో పెట్టుకొని, రహదా రుల వెంట తాత్కాలిక చలువ పందిళ్ళు, మంచినీటి సౌఖర్యం ఏర్పాటుచేసి ఊష్ణోగ్రతలనుండి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలనిపలువురు కోరుతు న్నారు. వెల్గటూర్ మండలం తో పాటు,రామగుండం, ధర్మపురి, గోదావరి ఎల్లంపల్లి ప్రాజెక్టు తీర ప్రాంతాల్లోఎండలతీవ్రతమరింత ఎక్కువగాఉంటుంది.మరికొన్ని రోజులపాటు ఎండ తీవ్రతమరిం త పెరిగే పరిస్థితి ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖహెచ్చరిస్తుంది.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

**మొదటి పేజీ తరువాయి...**దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పహాల్గంలో దాడిని ఖండించిన బొప్పాపూర్ గ్రామ ముస్లిం కమీటి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ ముస్లిం కమిటీ మొన్నటి రోజు నా కాశ్మీర్ పహాల్గం లో జరిగిన దాడి ని తీవ్రంగా ఖండించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర ఇంటలిజెన్స్ సంస్థలు హేచ్చరించిన కేంద్ర వై ఫల్యం వల్లే ఈ దాడి జరిగిందన్నారు.పుల్వామా ఘటన జరిగి నాలుగు సంవత్సచరాలు గడిచిన ఇప్పటి వరకు ఎలాంటి నీవేదిక ఇవ్వలేదన్నారు.పహాల్గం లో జరిగిన దాడి లో మరణించిన వారి ప్రణాలను మళ్ళీ తెచ్చి ఇవ్వగలరా అని కేంద్ర ప్రభుత్వన్ని ప్రశ్నిచ్చారు అలాగే జిల్లా గారికీ సోషల్ మీడియా పై నిఘా ఉంచా లని వారు కోరారు ఈ సోషల్ మీడియాలో కొందరు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు పెడుతున్నారు అన్నారు దయచేసి ల అండ్ ఆర్డర్ చెడి పోకుండా చూడాలి అని గారి ని వారు కోరారు ఈ కార్యక్రమం లో జమ మాసజీద్ అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ కమిటీ సభ్యులు అస్లాం షాకీర్ జకీర్ సద్దాం షౌకత్ వహీద్ గ్రామ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**మొదటి పేజీ తరువాయి...** పరిధిలోని వార్డులు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాల్లో మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఎక్కడైనా మురుగునీరు నిలిస్తే బ్లీచింగ్ పౌడర్ వేసి, ఆయిల్ బాల్స్ వేయాలని దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని దవాఖానాల్లో మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. వైద్యులు, సిబ్బంది మలేరియా లక్షణాలు ఉన్న వారికి నిర్ధారణ పరీక్షలు చేయాలని వారికి సరైన వైద్యం అందించాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ ఇల్లు, పరిసరాలు ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో..ప్రజలు కూడా అలాగే తమ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్, పీహెచ్ సీ డాక్టర్ సయ్యద్ సయిరా అంజుమ్, డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ

**- గంగాధర పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీసు కమీషనర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 :** కరీంనగర్, ఏప్రిల్ 25: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో హాజరు ఉన్న సిబ్బందితో ఆయన ముచ్చటించారు. వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించారు.కేసుల పెండింగ్కు గల కారణాలను అడిగి తెలుసుకుని,వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలని, సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో మమేకం కావాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి ఒక ప్రత్యేక పోలీస్ సిబ్బందిని కేటాయించాలని సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కమీషనర్ తెలిపారు. ప్రతి నెలా వారికి సంబంధించిన తాజా సమాచారాన్ని సేకరించి రికార్డు చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, పెండింగ్లో ఉన్న వారెంట్లను వెంటనే అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఎస్సై వంశీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభతో మరో పోరాటానికి నాంది

**-వేలాదిగా తరలి రండి..**
**సభను విజయవంతం చేయండి**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి**

**చురకలు విలేఖరి చిగురుమామిడి, ఏప్రిల్ 25 :** భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు చిగురుమామిడి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున నవాబుపేట గ్రామంలో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో బూటకపు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ బహిరంగ సభ నాంది కావాలని, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి గ్రామ గ్రామాన కార్యకర్తలు కంకణ బద్ధులై, గ్రామాల్లో కాంగ్రెస్



పార్టీ చేస్తున్న మోసాలను వివరిస్తూ ప్రజలను బహిరంగ సభకు తోడుకొని రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ మండలాధ్యక్షుడు రామోజ్ కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్య నారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మక్బూల్ పాషా, నాయకులు శరభంద రెడ్డి, కిష్టారెడ్డి, బోయిని సతీష్, కొక్కిస రవీందర్, ఆగయ్య, కూతురు రాజిరెడ్డి, ఎడెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 :** ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్ గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు వైద్యాలయాలు విద్యాలయాలు అల్లా హ్ ఆలయాలు , స్త్రీ సంరక్షణ లాంటి ధర్మ కార్యాలకు కాకుండా ఫైవ్ స్టార్ హోటళ్లు , షాపింగ్ మాల్స్ లాంటి వాటికి ఉపయోగించడం వాటి నుండి కూడా నామ మాత్రపు కిరాయి తీసుకుంటూఅవినీతికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ నడిబొడ్డు న చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వాక్స్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్స్ బోర్డు కు మాత్రం 600 నుంచి ?1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు.కార్యక్రమంలో. పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. గుండేటి గంగారం. %=%.కిషన్. నీలం రవి. తిరుపతి. సందీప్. మారుతి. ఆనందం. శ్రీధర్ గౌడ్. సంఘ శంకర్. గోవర్ధన్ రెడ్డి. చిన్న మల్లేశం. రాజకుమార్. అనంత రెడ్డి. జీవన్ రెడ్డి. రాజేశం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల ,ఏప్రిల్ 25 :** జగిత్యాల పట్టణ సమీపం లోని శ్రీ ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం సుహాసినిలు నిర్వహించిన కుంకు మార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది.నాల్గవ శుక్రవారం సందర్బం గా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో వెలసిన మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం మహిళలు భక్తులు భక్తి, శ్రద్ధలతో గావించారు.మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంల ఆశీర్వచనములతో సన్మానించారు. దేవాలయ సప్తమ బ్రహ్మోత్సవాలు మే 8 నుండి 12 వరకు ఐదు రోజుల పాటు జరుగు తాయని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతి శుక్రవారం సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుపబడుతాయని,దీనికి ఎలాంటి రుసుము లేదని ఆలయ నిర్వాహకులు తెలిపారు.కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చు తారని, రవాణా సౌకర్యం కలదని అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్.వడ్లగట్ట రాజన్న ధర్మకర్త భారతాల రాజసాగర్,ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతిలు పాల్గొన్నారు.

# వెల్లుల్ల గ్రామ యువకునికి ఆస్కార్ అవార్డ్



**చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 25 :** వెల్లుల్ల గ్రామ యువకుని అవార్డ్ కు ఎపిక చేసిన ఆస్కార్ అవార్డ్ గ్రహీత చెంద్రబోస్ :ఏమా గల్ఫ్ కామ్ కార్మిక గీత ఆలాపన పదవ వార్షికోత్సవ సందర్భాంగా యూఏఈ లో ఉన్న గల్ఫ్ కార్మికుల కోసం ఆన్ లైన్ లో పాటల పోటీలు నిర్వహించిన మా గల్ఫ్ న్యూస్ వారు ఇందులో థర్డ్ ప్రైజ్ సిగార్ అవార్డ్ కు విజేత గా నిలిచిన ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజగౌడ్ అవార్డు దుబాయ్ లో అందుకున్నారు,కె చంద్రబోస్ ఆస్కార్ అవార్డ్ గ్రహీత మాట్లాడుతూ కార్మిక గీతాలాపన సింగర్ లా పేర్లు మరియు పాటలు నా వార్ధకు రావాడం తో నేను స్వయంగా రాజా గౌడ్ ను కూడ థర్డ్ ఫ్రై జు కు ఎపిక చేసను అని అన్నారు.ఆంధ్రా ప్రదేశ్ మంత్రివర్యులు కోళ్ల రవీంద్ర మాట్లాడుతూ రాజాగౌడ్ పాడిన పాట లో గల్ఫ్ లో ఉన్నా కార్మికుల బాధ ఏంటో చక్కగా అర్థం అవుతుంది అని అన్నారు.గల్ఫ్ ఉన్న కార్మికుల కొరకు కార్మిక గీతాలాపన మా గల్ఫ్ వారు నిర్వహించాడము గొప్ప విషయం అని అన్నారు. రాజాగౌడ్ మాట్లాడుతూ మా కార్మికులోని ప్రతిభ ను గుర్తించి మాకు అవార్డులు ప్రదానం చేసిన మా గల్ఫ్ న్యూస్ వ్యవస్థాపకుకులు శ్రీకాంత్ ఎడిటర్ చీఫ్ ,సౌమ్య రిపోర్టర్ మా గల్ఫ్ న్యూస్ యూఏఈ,వారికి గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల కార్మికుల తరఫున ధన్యవాదాలు,తెలుపుతున్నట్లు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ అన్నారు.

# నాణ్యమైన ధాన్యానికి మద్దతు ధర

**-డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**

**-చిన్నాపూర్, సిరివంఛకోటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ,ఏప్రిల్ 25 :** రైతులు నాన్యత ప్రమాణాలతో కూడిన వరి దాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని డీసి ఎం ఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్, ధర్మపురి సింగిల్ విండో చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి రైతులకు సూచించారు.ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడిన చిన్నపూర్ , సిరివంచకోట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సహకార సంఘం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, నాయకులు, రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ ?2320, సాధారణ రకం ? 2300 రూపాయలు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాంద్ర అశోక్ రావు, ఉపాధ్యక్షులు నగునూరీ నర్సగౌడ్, నాయకులు కండ్లే మదన్, మరిపెల్లి రవీందర్ రెడ్డి, బిరుపూరు తిరుపతి,బల్గురి రామారావు, బోయినపల్లి కమలాకర్ రావు, పూజల కనకయ్య, గట్టు గంగారం,దాసరి లచ్చయ్య , కళ్యెం మోహన్, గైని శ్రీనివాస్,చల్ల తిరుపతి, బుర్ర రమేష్, గడ్డం నారాయణ,బుగ్గారం మండల రెవెన్సు ఇన్స్పెక్టర్ బాపురెడ్డి, ఏ ఈ ఓ లు నవీద్, అయ్యోరీ రాజేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్‌ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్,25 :** కోరుట్లలోని 100 పడకల ఆసుపత్రిలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికై బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి ఇచ్చిన 2 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆరో వాటర్ ప్లాంట్ ను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి పూర్తి స్టాఫ్ ను, పరికరాలను అందించాలని ఆరోగ్య శాఖ మంత్రినీ మీడియా ముఖంగా కోరారు.

# భైపిసిలో ప్రతిభ కనబరిచిన రుష్ధ ఆఫీఫా

**- సన్మానించిన వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్**



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,ఏప్రిల్ 25 :** పట్టణానికి చెందిన రుష్ఠ అఫీఫా. షేక్ సాజిద్, ఫాతిమాల కూతురు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ 1000/ 983 8వ స్టేట్ ర్యాంక్ సాధించడంతో రుష్ఠ అఫీఫా ను శుక్రవారం వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అందే మారుతి బాపూజీ నాయకులు షేక్ అహ్మద్ కోరే రాజ్ కుమార్ సాజిద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 25 :** ఇబ్రహీంపట్నం ఈరోజు వర్షకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆవుల రజినీకాంత్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమనికి హాజరైన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ .వారితో పాటు ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్,వెంకటేష్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి ప్రభాకర్**

**-ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా జగిత్యాలలో ర్యాలీ**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల ,ఏప్రిల్ 25 :** మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రభాకర్ కోరారు.శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి డిఎమ్,హెచ్ ఓ ప్రభాకర్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నిర్మూలనకు సమాజంతో కలిసి మనం పని చేద్దామన్నారు.గ్రామాల్లో, ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి నిలువల్లో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని ప్రభాకర్ తెలిపారు.దోమలు పుట్టకుండా, మనుషులను కుట్టకుండా చూసుకుంటే మలేరియాను తరిమికొట్ట వచ్చని అన్నారు.కార్యక్రమం లో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, డాక్టర్. శ్రీలత, ఏఎన్ఎం లు మేరీ, మాదేశి శిరీషా,ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బసవేశ్వర జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**-కమిటీ సభ్యులుగా గుంటి జగదీశ్వర్**



**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 25 :** మహాత్మ బసవేశ్వర జయంతిని ఈనెల 30 న అధికారికంగా జరుపాలని భావించి రాష్ట్ర ప్రభుత్వం 22 మందితో ఒక ఉత్సవ కమిటీని నియమించింది. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో, రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బసవ జయంతిని నిర్వహించేందుకు గాను ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని అందులో భాగంగానే ఉత్సవ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్సవ కమిటీ చైర్మన్ గా జాహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో పాటు జగిత్యాల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది గుంటి జగదీశ్వర్ తోపాటు 22 మందితో కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగదీశ్వర్ నియామకం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులుగా నియామకం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జాహిరాబాద్ ఎంపీ, కమిటీ చైర్మన్ సురేష్ శెట్కార్ కు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాలలో బంద్ ప్రశాంతం

**-స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన వ్యాపారులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 25:** కాశ్మీర్ ఘటనకు నిరసనగా జగిత్యాలలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల పట్టణ బంద్ కు పిలుపునివ్వగా జగిత్యాలలో వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేశారు. బంద్ కు దాదాపు అన్ని దుకాణాలు మూసివేయగా, ఘటనకు నిరసనగా జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయమే భారీ ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ ఘటనకు నిరసనగా ఇచ్చిన పిలుపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

**పహల్గం ముష్కర దాడి పై జగిత్యాల వాకర్స్ నిరసన..**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివిధ సెంటర్ల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పట్టణంలోని ప్రధాన సెంటర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అమరులైన పర్యాటకులకు జోహార్లు అర్పిస్తూ పాకిస్థాన్ వ్యతిరేకంగా మీద నినాదాలు చేశారు. వివేకానంద మినీ స్టేడియం, ఎస్ కే ఎన్ ఆర్, మున్సిపల్ పార్క్, ధరూర్ క్యాంప్ వాకర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 బైక్స్ పై తహసీల్ చౌక్, కొత్త బస్టాండ్, టవర్, గంజ్, హనుమాన్ వాడ, ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేసారు. అంతకు ముందు వాకర్స్ తహసీల్ చౌక్ లో ఉగ్రవాద చర్యకు మృతి చెందిన వారికి సంతాపంగా 2 నిముషాలు మౌనం పాటించారు. అనంతరం పలువురు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పర్యాటకులపై పాశవిక దాడికి పాల్పడ్డ ఉగ్రవాధులను కఠినం గా శిక్షించాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఒద్ది హరిచరణ్ రావు, అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు, గౌతంరెడ్డి, గుండా సురేశ్, పాత సుధాకర్, ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు కొత్త ప్రభాకర్, ముప్పల రామచంద్ర రావు, మాజీ కౌన్సిలర్ లు గాజుల రాజేందర్, రేపేల్లే హరికృష్ణ, నేరెళ్ల వెంకన్న,సుధాకర్ రావు ఎర్ర నర్సయ్య రవి శేఖర్ గౌడ్, గంగాధర్, రంగు రాజయ్య, రమణారావు, వాకర్స్ పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించి నిర్మించిన బేస్మెంట్ కూల్చివేత



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 25 :** రాయికల్ పట్టణంలోని 10వ వార్డులో రోడ్డును ఆక్రమించి నిర్మించిన బేస్మెంట్ ను కూల్చి వేసినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ శుక్రవారం తెలిపారు. అక్రమ నిర్మాణం చేపడితే తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం ఎలాంటి నోటీసులు అందించకుండా కూల్చి వేయబడునని తెలిపారు. నూతన ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** జగిత్యాల జిల్లా తుర్కకాశ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి సంఘ సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అలీలను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడేసాబ్ తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, అలీమ్,కరీం, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ శ్రేణులతో కలసి జమ్మూకాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్రావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లగానికి సిద్ధంగా ఉన్నారని, జిల్లా నుండి 20వేలకు పైగా మంది తరలివెళ్తారన్నారు. సభకు తరలివెళ్లే ముందుకు బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. అనంతరం మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వచ్చేందుకు బిడి కార్మికులు దారి ఖర్చులకు విరాళం అందిస్తున్నారని, మాజీ సీఎం కేసిఆర్ పై తెలంగాణ ప్రజలు ఎంతో అభిమానం చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గట్టు సతీష్, ఆనంద్ రావు, వోల్లం మల్లేశం, సమీండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ పిలుపు మేరకు మెట్ పల్లి బంద్



**చురకలు ప్రతినిధి,మెట్టుపల్లి, ఏప్రిల్ 25 :** పహాల్గం టెర్రరిస్ట్ అటాక్ వలన మరణించిన భారతీయులకు సంఘీభావం తెలియజేస్తూ విశ్వ హిందూ పరిషత్ పిలుపు మేరకు తేదీ 25-4-2025 మెట్ పల్లి బంద్ పిలుపు మేరకు అందరూ కూడా స్వచందంగా బంద్ పాటించి సంఘీభావం తెలిపి ఉదయం 8 నుంచి రాత్రి 8వరకు12గంటల బంద్ తమ తమ షాప్‌లు స్వచ్ఛందంగా బంద్ చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభాస్థలిని పరిశీలించిన విద్యాసాగర్ రావు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్,25 :** బీఆర్ఏస్ రజతోత్సవ సభ స్థలి రూట్ మ్యాప్ ను పరిశీలించిన జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఏస్ పార్టీ రజతోత్సవ మహాసభకు సంబందించిన సభాస్థలి రూట్ మ్యాప్ ను కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరిశీలించారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలిరానున్న బీఆర్ఏస్ శ్రేణులు అభిమానుల వాహనాల పార్కింగ్ తోపాటు రూట్ మ్యాప్ ను సందర్శించారు. దేశ చరిత్రలోనే అతి పెద్ద మహాసభ గా ఈ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. వారితో పాటు కోరుట్ల నియోజవర్గ బీఆర్ఏస్ నాయకులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-డిఆర్‌డిఓ, పీడీ రఘువరన్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం పైడిపల్లి, రాంనూర్,గుల్లకోట,రాజారాంప ల్లి ఐకెపి సెంటర్ల లో దాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయా లని పిడి, డి ఆర్ డి ఏ రఘువర న్ఆదేశించారు. శుక్రవారం పైడి పల్లి కొనుగోలు కేంద్రాన్ని సంద ర్శించి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని సూచించారు. రైతులు ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చిన వెంటనే డాక్యుమెంట్స్ ఇవ్వాలని రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు శేఖర్, అనిల్, ఏపీఎం చంద్రకళ, సీసీలు మురళి,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

**-వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** కశ్మీర్ లోని పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు అతిక్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎం ఎస్ రెడ్డి, ఎక్కేటి మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమల్ తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

# బేగంపేటలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం జై భీమ్ జై బాపు జై సంహిదాన్ కార్యక్రమాన్ని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాప్పన్న మరియు రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం మరియు బేగంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమరయ్య గౌడ్ పాల్గొన్నారు.మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ తాజా మాజీ ఎంపీపీ రేల్లి దేవక్క - కొమరయ్య గౌడ్ గారు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ...కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్వల శంకర్ యూత్ అధ్యక్షులు ఊదరి కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరకొప్పుల తులసిరాం గౌడ్ తీగల రాజమల్లు శ్రీరాముల కుమార్ యాదవ్ బొంతల సదానందం కొత్తూరి మోహన్ సుద్దాల కిరణ్ లక్కార్తి మల్లయ్య గుండా శ్రీనివాస్ రేణికుంట్ల కొమురయ్య రేగళ్ళ రాజేశం అనవేణ రాజమల్లు మాతంగి కుమార్ రంగం దశరథం కందుకూరి శ్యామ్ అమ్మ సారయ్య బరుపటి కొమురయ్య ఆరంద రాజు లక్కార్తీ శ్రీను తాళ్లపల్లి అంజయ్య మరియు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# పహాల్గం ఉగ్రవాద దాడిని ఖండించిన ముస్లింలు



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 25 :** హుజురాబాద్ పట్టణంలోని శుక్రవారం రోజు నమాజు చదవడానికి ఇంటి నుండి బయలుదేరేటప్పుడు ప్రతి ముస్లిం సోదరుడు తన చేతికి బ్లాక్ రిబ్బన్ బ్యాచ్ పెట్టుకొని మసీదులకు శుక్రవారం నమాజు చదవడానికి వచ్చినారని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ప్రహల్గా మ ప్రాంతంలో నాలుగు రోజుల క్రితం పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు సైనికుల దుస్తులను వచ్చి అమాయకులైన 29 మందిని ఉగ్రవాదులు తుపాకులతో కాల్చి చంపినారు పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈరోజు శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణంలో 1 జామే మజీద్ 2 ఏక్ మీనార్ మజీద్ 3 మక్కా మసీద్ 4 మస్జిద్దే బషీర్ 5 కౌసర్ మజీద్ 6 మస్జిద్ అమర్ మస్జిదులలో శుక్రవారం నమాజ్ చేయడానికి వచ్చిన ప్రతి ముస్లిం సోదరుడు తన చేతిని నల్ల రిబ్బన్ చేతికి కట్టుకొని ప్రతి ఒక్కరు పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలియపరిచినారని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ మున్ను మహమ్మద్ ఇర్ఫాన్ మహమ్మద్ అస్మతుల్లా ఖాన్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మొహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ ఫయాజ్ సయ్యద్ అబ్దుల్ జమీల్ మొహమ్మద్ అంజత్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మహమ్మద్ హర్షత్ పిలుపు మేరకు ముస్లిం సోదరులందరూ ప్రతి ఒక్కరు నమాజ్ కు వచ్చేటప్పుడు బ్లాక్ రిబ్బన్ చేతులకు కట్టుకొని మసీదులో నమాజు చదివినారు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేస్తూ భారతదేశంలో హిందువులు క్రైస్తవులు ముస్లింలు సిక్కులు ఐక్యతముగా ఉంటున్నాం ఉంటాం మమ్మల్ని ఎవరైనా విడగొట్టడానికి ప్రయత్నం చేస్తే వారిని తగిన గుణపాఠం చెప్తాం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు పహాల్గామ లో 29 మంది అమాయకులు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఆర్థికంగా వారికి అందించాలని వారందరినీ వారి కుటుంబాలకు సంబంధించిన వారికి అన్ని రకాలుగా ఆదుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ భారతదేశ ప్రధానమంత్రి మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు మరణించిన 29 మంది ప్రజల తరపున తప్పకుండా భారతదేశం సైనికులు పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

## సన్మానం చేసిన ఎంపీడీవో



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 25 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఆడెపు (సామ్రాట్) రాజేష్ దంపతుల ను కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత ఎంపీ ఓ కాటం భాస్కర్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గత శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు రాజేష్ తమవంతుగా యూనిఫారాలను కుట్టి అందజేశారు. దీంతో రాజేష్ ను ఎంపీడీవో లలిత భాస్కర్లు అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి, మరియు సిబ్బంది మేడగోని శ్రీనివాస్ గౌడ్,రాజు,నల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జేఏసీ ఎన్నిక





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** పెద్దపెల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట రాజయ్య ని మరియు జిల్లా జనరల్ సెక్రెటరీగా కళాధర్ రెడ్డి నియమించారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మరియు రెడ్డి రాంరెడ్డి మరియు కృష్ణ ఫర్ మరియు ప్రసాద్ ప్రకటించారు.ఈ పదవి రావడానికి ఎంతగానో కృషి చేసినటువంటి రాష్ట్ర వైస్ చైర్మన్ బోగే పద్మ కి మట్ట రాజన్న కళాధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని అలాగే ప్రత్యేక తెలంగాణలో ప్రతి ఉద్యమకారుల్ని గుర్తించి వారికి పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి ఈ పదవి రావడం పట్ల మేదరి లింగస్వామి పంతకాని రవి దాసరి ప్రసాద్ గట్టపెల్లి మండలం నుంచి బండ సురేష్ గాదం శంకర్ హర్షం వ్యక్తం చేశారు. కాగా ఉద్యమకారుల హక్కులకై పోరాటం చేస్తామని రాజయ్య మరియు కళాధర్ రెడ్డి పేర్కొన్నారు.

## అలరించిన సుందరకాండ ఏకపాత్రాభినయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయం వద్ద శ్రీమాన్ సోమేశ్వర శర్మ, ప్రదర్శన హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో సుందరకాండ ఏక పాత్రాభినయం నృత్య ప్రదర్శన ఎంతో అలరించింది. గురువారం రాత్రి సుమారు రెండు గంటల పాటు సుందరకాండ ఏకపాత్ర నృత్య ప్రదర్శనకు వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు ప్రజలు హాజరై వీక్షించారు. ఎంతో ప్రావీణ్యత గల శ్రీమాన్ సోమేశ్వర శర్మ వందలాది ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని అలాగే లండన్ మరియు అమెరికా ప్రాంతాల్లో తమ ప్రదర్శన ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా సోమేశ్వర శర్మను కమాన్ పూర్ హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చిర్రసత్యం, సూర భాస్కర్, బొజ్జ చారి కొమ్ము శ్రీనివాస్ తో పాటు హనుమాన్ దీక్షపరులు కొట్టే శంకరయ్య, సజ్జనపు చొక్కయ, అవునూరి కిరణ్, కొట్టే సత్తయ్య, కడారి రమేష్ ఇత్తాయితలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు

# పోటీ పడతారు... కానీ రైతులను పట్టించుకోరా?

- ప్రజల మధ్యలో ఉండి అండగా ఉంటున్న కేకే మహేందర్ రెడ్డి
- యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి

**చురకలు విలేకరి,ముస్తాబాద్, ఏప్రిల్ 25 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి శుక్రవారం ప్రెస్ మీట్ ఎర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని 7 రోజులు అవుతున్న రైతన్నను స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.రైతుల కష్టం వరుణుడిపాలైంది అన్నారు.రజతోత్సవ సభ పై ఉన్న శ్రద్ధ రైతుల పై లేకపోవడం సిగ్గుచేటన్నారు. కనీసం రైతుల్ని పరామర్శించే తీరిక స్థానిక ఎమ్మెల్యే అయిన మీకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రజతోత్సవ సభలు పెడితే భరోసా వచ్చినట్లేనా అని అన్నారు.పంట నష్టపోయిన రైతులం దరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుం టుందని,రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఓడిన,గెలిచిన ప్రజల మధ్యలో ఉండివారికి అండగా ఉంటున్నారన్నారు.



# ఉగ్రవాదాన్ని ఐక్యంగా అంతమొందించాలి

- -మత విభజనలు దేశానికి ప్రమాదకరం
- -పహల్గాం ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి
- -ఉగ్రదాడిపై నల్ల రిబ్బన్లతో జుమా నమాజ్‌కు హాజరైన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్



**చురకలు విలేకరి,కరీంనగర్, ఏప్రిల్ 24 :** జమ్మూ కాశ్మీర్ పహేల్గం లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుష,హేయమైన చర్య అని దేశ ప్రజలు ఒక్కటిగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొని టెర్రరిజాన్ని తుదముట్టిం చాలని, మత విభజనలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఘటనపై లోతైన దర్యాప్తు జరపాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్, నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎంఐఎం పార్టీ అధినేత భారీశ్వర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం నమాజ్ కు నల్ల రిబ్బన్లను కట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మృతులకు నివాళు లర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన వారందరి కోసం శుక్రవారం నమాజులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ.. అనేకసార్లు ప్రధాని, హెూం మంత్రి జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదం అంతమైందని అన్నారని, పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా నకిలీ నోట్లు టెర్రరిస్టులకు అందుబాటు లో లేకుండా చేయాలనే నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వారం రోజుల క్రితం నకిలీ నోట్లు చెలామణిలోకి వచ్చాయని ఆర్.బి.ఐ చెప్పిందన్నారు. ప్రకటనలకు ఆచరణకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయ న్నారు. జమ్మూ కాశ్మీర్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కాశ్మీర్ పోలీస్, మిలటరీ,నిఘా వ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్నాయని భద్రత ఏర్పాట్లు ఎందుకు తగు రీతిలో చేయలేదన్నారు. అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. ప్రజల భద్రత ఉగ్రవాదం అంతం కోసం ప్రభుత్వాలు పనిచేయలే కానీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తగదన్నారు. ఘటన జరిగిన తర్వాత 143 కోట్ల భారత పౌరులను ఐక్యంగా నిలబెట్టాల్సిన సమయంలో మతపరమైన సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతూ ఉండడం ఇది చాలా ప్రమాదకరం అన్నారు. మతకల్లోలాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఉగ్రవాదులకు కులం లేదు, మతం లేదు ఉగ్రవాదం అంతా విధ్వంసం తప్ప మరేది లేదని, ఉగ్రవాదాన్నీ అంతం చేయడం కోసం ప్రపంచ దేశాలు సైతం సహకరించుకుంటున్న విషయం మర్చిపోకూడదు అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలంటే భారతదేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, మతపరంగా రెచ్చగొడితే అది దేశానికి ప్రమాదం అని అన్నారు. కాశ్మీర్ ప్రజలు ఎప్పుడు మతోన్మాదులు కారని మతసామరస్యాన్ని కోరుకునే వారన్నారు .కాశ్మీర్ ప్రజలు విభజన సమయంలో ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, కావాలని కోరుకున్నారని, భూమి పంపకం కోసం పోరాటం జరిపారని గుర్తు చేశారు. పర్యాటకులు వెళితేనే కాశ్మీర్ ప్రజలు బతుకుతారని భవిష్యత్తు ఉంటుందని, మతసామ రస్యాన్ని కోరుకుంటున్న అలాంటి వారిని మతం పేరుతో ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారని, ఉగ్రవా దుల నుండి తుపాకి గుంజుకునే ప్రయత్నంలో హార్స్ రైడర్ సయ్యద్ అదిల్ హైదర్ షా ను కాల్చి చంపారని ఆ యువకుడు ఒక ముస్లిం అని మర్చిపోకూడదన్నారు. దుర్మార్గమైన దాడి జరిగినప్పుడు దేశమంతా ఒకటిగా ఉండాల్సిన సమయంలో రొచ్చుగుంతలో చేపలు పట్టినట్లు కొంతమంది మత పరమైన చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది దేశ భద్రతకు, సమగ్రతకు, మత సమరస్యానికి హానికరమన్నారు. కేంద్రం బాధ్యతగా వ్యవహరించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షాకిర్ నప్వి, షకిలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు స్వచ్ఛంద బడిబాట కార్యక్రమం

-మండల విద్యాధికారి శోభారాణి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 25 :** వీణవంక మండల పరిధిలోని చల్లూర్ ,హిమ్మత్ నగర్, మామిడాలపల్లి, తదితర గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి శోభారాణి ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమం భాగంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుట అలాగే ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించడం జరిగింది. దీని ద్వారా సుమారుగా 50 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు చొరవ చూపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఎంఈవో తెలిపారు. నాణ్యమైన విద్యుత్ తో క్రీడలు మానసిక ఉల్లాసానికి తదితర కార్యక్రమాలు చేపట్టాడు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్,గోలి సుమతి, శ్రీనివాస్,బాలాజీ, రవీందర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## నరమేధం సృష్టించే వారిని కాల్చి చంపాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** కాశ్మీర్ పహెల్గంలో నరమేధం సృష్టించిన టెర్రరిస్టులను కాల్చి చంపాలని బసంత నగర్ ముస్లిం నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం పైల్గామ్ నరమేధానికి ఖండిస్తూ జామా మజీదు నుండి ర్యాలీ చేయడం జరిగింది.మన దేశము గంగాజహమున తహసీబు కాబట్టి ఈరోజు మనకు జరిగిన ఈ సంఘటనను ఇస్లాం ఎప్పుడు క్షమించదు. ఎప్పుడు ఇస్లాం బోధిస్తుంది అందరు కలిసి మెలిసి ఉండటం మాది సెక్యులర్ రాజ్యం మా దేశాన్ని మేమే పరిపాలించుకుంటాం మీ యొక్క జోక్యం మాకు అవసరం లేదు అని అని పేర్కొన్నారు. పాకిస్తాన్ ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అనే నినాదాలతో ర్యాలీ చేయడం జరిగింది. దీనికి మా యొక్క సానుభూతి ముస్తాక్ అహ్మద్ ఫసి తాజుద్దీన్ గోరెజానీ మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దురుసుగా ప్రవర్తించిన ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

-బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**చురకలు ప్రతినిధి,ఎలారెడ్డి పేట ఏప్రిల్ 25 :** సిరిసిల్ల వన్ పల్లి రూట్ మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం నడపాల్సింది. పోయి ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతూ, దుర్భాషలాడుతూ ప్రయాణికులు దిగాల్సిన చోటు కాకుండా వేరే చోట దించడం లేదని వాపోయారు. ఆర్టీసీలో చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపబడును. అని రాసి పెట్టడం రాతలకే పరిమితం అయ్యేటట్లు చేస్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసి డ్రైవర్ రాంచందర్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని గర్జనపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన మహాలక్ష్మి పథకం గ్రామీణ మహిళలకు, పేదవాళ్లకు అందకుండా పోతున్నది. సదరు డ్రైవర్ కనీసం గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ఆపరేషన్ అయిన వాళ్ళు అని బ్రతిమిలాడినా బస్సును ఆపకుండా నడుపుతున్న ఇలా ఎందుకు చేస్తున్నావని అడిగితే మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అని భాధ్యతరహితంగా వ్యవహరిస్తున్న సదరు డ్రైవర్ పై విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల ప్రశాంత్, గజ్జెల అశోక్, నగరపు పోచయ్య, లంక రాజయ్య, దోమకొండ స్వామి, మల్యాల గోవర్ధన్, లింగంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

-బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 25 :** వీణవంక మండల పరిధిలోని వల్బాపూర్ గ్రామానికీ చెందిన మాజీ సర్పంచ్ కొమురయ్య తల్లి స్వర్గస్తులైనారు. అని తెలిసిన వెంటనే వచ్చి భౌతికాయానికి పూలమాలయసి నివాళులర్పిలిచ్చి వారి కుటుంబాన్ని ఓదార్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, లస్మక్క పల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల సమ్మి రెడ్డి తండ్రిస్వర్గస్తులైన తెలుసుకున్న వెంటనే వారి కుటుంబాన్ని ఓదార్చారు.వారి వెంట నాయకులు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి,మల్లారెడ్డి,శ్రీనివాస్ యాదవ్, ఉడుత కుమార్,కొండల్ రెడ్డి, అప్పన కొమురయ్య, ఈదునూర్ కుమార్ ,సమ్మిరెడ్డి,శంకర్, మోటం శ్రీనివాస్, పల్లె రాయమల్లు, బూత్ అధ్యక్షులు ఉన్నారు.

## స్ఫూర్తి సేవ రత్న అవార్డుకు ఎంపికైన కండెమ్ సురేష్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** రామగిరి మండలంలోని ఎనిమిదవ కాలనీ చెందిన వై కే ఫౌండేషన్ అధ్యక్షుడు కండెం సురేష్ సేవా రత్న స్ఫూర్తి పురస్కారానికి ఎంపికైనట్లు నిర్వాహకులు మధు ధర్మారెడ్డి తెలిపారు. కాగా సురేష్ వై కే ఫౌండేషన్ ద్వారా ఎందరికో రక్తదానం చేయించి ప్రాణదాతగా నిలిచారు. అలాగే కరోనా సమయంలో భోజనాలు అందించి ప్రజల మన్నలను పొందారు. ఆయన చేసిన ప్రజాహిత కార్యక్రమాలే ఆయనకు స్ఫూర్తిగా మిగిలి సేవా రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. కాగా ఫ్యూరీ కమిటీ కండెం సురేష్ ను ఎంపిక చేశారు. ఈ అవార్డు హైదరాబాదులో త్వరలోనే ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఆయన ఎంపిక పట్ల 8వ కాలనీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో సాధించాలి : డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 :** ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో సాధించాలి అని సింగరేణి సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.పని గంటలు పూర్తి స్థాయిలో వినియోగిం చాలి అని డైరెక్టర్ పిపి, మరియు పా .కె.వెంకటేశ్వర్లు ఓసిపి3 ప్రాజెక్ట్ సందర్శన లో అన్నారు.ఆర్జీ 2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్ ను సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ & ప్లానింగ్,కె.వెంకటేశ్వర్లు గారు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్యతో కలిసి సంధార్శిం చారు.వారు ముందుగా ఓసిపి-3 కృషి భవన్ నందు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు అధికారులతో కలిసి సమావేశము నిర్వహించి గనికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు, ఓవర్ బర్డన్ లక్ష్యాలు అడిగి తేలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలు యంత్రాల వినియోగం పెంచుకోవాలని తదితర విషయాలను అధికారులకు సూచించారు.అనంతరం అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉద్యోగులకు అందిస్తున్న క్యాంటిన్ సదుపాయాలను పరిశీలించి, స్వయంగా అధికారులతో మరియు ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అలాగే ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, క్వారిలోనికి దిగి డ్రాగ్ లైన్, కోల్ బెంచ్ మరియు ఆర్వీఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. అనంతరం సిహెచ్పీ నుండి బొగ్గు రవాణా విషయాలను తెలుసుకున్నారు.వర్షాకాలం వచ్చే లోగా ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని డైరెక్టర్ ప్రాజెక్ట్ & ప్లానింగ్,కె.వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని, మంచి నీరు, మజ్జిగ తీసుకోవాలని వారు తెలిపారు.వారి వెంట వెంట ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్,ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజినీర్ నర్సింహారావ్, ప్రాజెక్ట్అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సిఏంఓఏఐ ప్రతినిధి నర్సింహులు, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమర్, డీజీఎం ఐఇ మురలీకృష్ణ, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, డీజీఎం విజయ్ కుమార్, సిహెచ్పీ ఇంచార్జ్ సదానందం, సీనియర్ ఎస్టాట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్,ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు ప్రతినిధులు మరియు నాయకులు ఎల్.ప్రకాష్,రాజరత్నం తదితరులు ఉన్నారు.

# పహేల్గాం ఉగ్రదాడి అతికిరాతకం

**-మౌలానా మజార్ ఖాస్మీ -నైముద్దీన్**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్, 25 :** జమ్మూ కాశ్మీర్‌లోని పహెల్‌గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పో యిన ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన వ్యక్తమైంది.ఈ దారుణ ఘటన ను ముస్లిం మతపరమైన సంస్థలు, మౌలానాలు తీవ్రంగా ఖండించారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో శుక్రవారం ప్రత్యేక నమాజ్ అనంతరం జమియత్ ఉలమా-ఇ-హింద్ జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు మౌలానా మజార్ ఖాస్మీ ఈ దాడిని “కిరాతకమైన చర్య”గా పేర్కొన్నారు. ఇస్లాం శాంతిని ప్రోత్సహించే మతమని, ఉగ్రవాదానికి ఇస్లాంలో స్థానం లేదని స్పష్టం చేశారు.బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఈ దాడిని ఖండిస్తూ, తమ ప్రస్తుత వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలను మూడు రోజుల పాటు నిలిపివేస్తామని ప్రకటించరు.ఇది బాధితుల కుటుంబాలపట్ల సంఘీభావం గా తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. బాధితుల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు.జమాత్-ఇ-ఇస్లామీ హింద్ జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు నైముద్దీన్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ ఈ దాడిని “అమానుషమైన చర్య”గా పేర్కొన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలకు ఎలాంటి న్యాయమూ లేదని,బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని కోరారు.ఈ సంఘటనపై ముస్లిం మతపరమైన సంస్థలు మౌలానాలు ఒకే స్వరంతో స్పందిస్తూ, ఉగ్రవాదానికి మతంతో సంబంధం లేదని, ఇస్లాం శాంతి, మానవత్వాన్ని ప్రోత్సహించే మతమని స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, ఉగ్రవాదాన్ని ఖండించారు.ఈ కార్యక్ర మంలో పట్టణంలోని ముఫ్తీలు, మౌలా నాలు, హాఫేజ్, మస్జిద్ ఇమామ్‌లు, మౌలానాలు, మస్జిద్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు ముస్లిం మైనారిటీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు**

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బాపూర్, ములుగు జిల్లా వేదికగా ఘనంగా గెట్ టు గెదర్ వేడుకలు**



**చురకలు ప్రతినిధి,ములుగు ఏప్రిల్ 25 :** వివిధ రంగాలలో వృత్తి పరంగా ఎక్కడెక్కడో స్థిరపడి, చదువు నేర్పిన గురువులను గుర్తు పెట్టుకుని సన్మానించాలి అనే ఆలోచన తో పూర్వ విద్యార్థులు అందరు ఏకమై గెట్ టుగెదర్ అనే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2002-03 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు విద్యాబుద్ధు లు నేర్పిన గురువులు హాజరై విద్యార్థుల ను దీవించి,ఆశీర్వదించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి విద్యార్థులు ఒకరినొకరు చూసుకొని పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటూ మురిసిపోయారు.అవధులు లేని ఆనందాన్ని పంచుకున్నారు. ఒరేయ్ ఎలా ఉన్నావ్ రా బాగున్నావా రా అంటూ అలనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. గురువుల చేత బెత్తం దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఆనంద భాష్పాలు రాల్చారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ,మీరు మీ తల్లిదండ్రుల ను,కుటుంబాలను, భార్య పిల్లలను, గౌరవించాలని, ప్రేమించాలని, ఆత్మీయంగా పలకరించాలని వారు తెలిపారు. మీరు ఏ పని చేసినా ఆ పనిని దైవంగా భావించాలని, పాజిటివ్ దృక్పథంతో, మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ మీరు,మీ పిల్లలు, మీ తల్లిదండ్రులు, అందరు క్షేమంగా ఉండాలని మనసారా దీవిస్తున్నామని వారు విద్యార్థులను ఆశీర్వదించి దీవించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకకు మమ్ములను హాజరు పరిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన వీరయ్య, జనార్ధన్, సంపత్, రామకృష్ణ, సంధ్య, పర్వీన్, రాజకుమార్, తో పాటు విద్యార్థిని విద్యార్థులు విజయ్, కిషన్, అరుణ, సునీత, సుమలత, కవిత, శిరీష, సురేందర్, ఆనంద్ తదితర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ బంద్‌ను విజయవంతం చేయండి



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 25 :** జమ్మూ కాశ్మీర్ లో జరిగిన సంఘటన నిరసిస్తూ ఈనెల 26 శనివారం రోజు మల్లాపూర్ బంద్ కు సహకరించాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బంద్ కు వర్తక, వాణిజ్య, విద్య, హెూటల్స్ ,కూరగాయల మార్కెట్ తదితర సంబంధించిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని మన భారతదేశ ఐక్యతను హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని జమ్మూ కాశ్మీర్ లో జరిగిన సంఘటనలో మృత్యు కుటుంబాలకు మనందరం ఇచ్చే మనోధైర్యమే ఈ బంద్ అని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని, కుల మతాలకు అతీతంగా బంద్ లో భాగ్యసాములు కావాలని వారు కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి వినతి



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 25 :** బీర్ పూర్ మండలంలోని కమ్మునూరు నుండి చిత్రవేణిగూడెం, తాళ్లధర్మారం, రేకులపల్లి నుండి ఆరవెల్లి వరకు సిసి రోడ్డు నిర్మించాలని కోరుతూ శుక్రవారం మండల నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కమ్మునూరు, చిత్రవేణిగూడెం, తాళ్లధర్మారం, రేకులపల్లి గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 25 :** జగిత్యాల పట్టణంలోని మంచినీళ్లబావి వద్ద నివాసం ఉంటున్న గొల్లపల్లి జగన్ గౌడ్(38) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందాడు. గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి పోవడంతో ఎండల తీవ్రతకు తట్టుకోలేక అనారోగ్యానికి గురై శుక్రవారం జగన్ గౌడ్ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ప్రోటోకాల్ మరిచిన అధికారులు



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 25 :** బీర్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో మండల అధికారులు ప్రోటోకాల్ మరిచారు.కార్యక్రమ ఫ్లెక్సీపై నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఫోటో పెట్టకపోవడంతో జిల్లా బిజెపి నాయకులు పాత రమేష్, మాజీ సర్పంచ్ గరకుర్తి శిల్ప రమేష్ లు ఆందోళన చేపట్టారు.దీంతో స్పందించిన అధికారులు ఫ్లెక్సీపై నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఫోటోను కలర్ జిరాక్స్ తీసి అతికించారు.

# పెహల్గాం మృతులకు జర్నలిస్టులు నాయకులు నివాళులు





చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 25 : కాశ్మీర్లోని పెహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కమాన్ పూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఇ ర్యాలీకి పుర ప్రముఖులు హాజరయ్యారు. మండల కేంద్రంలోని హబ్బు కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి క్యాండిల్ లో వెలిగించి మౌనం పాటించారు. అహల్గం లో టెర్రర్ ఎటాక్ ను నిరసిస్తూ ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు నిర్వహించారు. శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ పొన్నం నవీన్ పటేల్ ఆరేపల్లి శంకర్ తోపాటు పుర ప్రముఖులు ఇనగంటి భాస్కరరావు, వాయినాల రాజు, తాటికొండ శంకర్ , కిషన్ రెడ్డి,బొమ్మగాని అనిల్ ,మత్స్యగిరి రాము, జంగేపల్లి అజయ్ ,తో పాటు జంగిపల్లి రాజేష్, నల్ల వెల్లి శంకర్ , గడప కృష్ణమూర్తి, జంగేపల్లి శ్రీనివాస్ , నీలం శ్రీనివాస్, బొంపల్లి రాజయ్య కాసా రవి,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారులు మద్దతు తెలిపారు.

# ప్రయాణికుల బ్యాగులు దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**-నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు.. 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు**

**- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**






చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 24 : కరీంనగర్ బస్టాండ్లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 10 లక్షల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ రోజు ఉదయం కమాన్ చౌరస్తా వద్ద కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తమ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతున్న చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47), అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బస్టాండ్లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ, లగేజ్ స్టాండ్పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు మరియు నగదును దొంగిలి స్తున్నట్లు అంగీక రించాడు. నిందితుడు గతంలో కూడా కరీంనగర్ మరియు అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని పోలీసులు తెలిపారు. సంపత్ రెడ్డి ఇటీవల ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, మరియు ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచను న్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

# గాగిల్లాపూర్లో వ్యవసాయ కళాశాల స్థాపనకు స్థల పరిశీలన



చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 25 : మానకొండూర్ నియోజక వర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శిం చి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణాలు చేపట్టా లో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమతు లు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్ధిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ. 47 కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నది. గతంలో 2023-24 విద్యా సంవత్సరంలో సిద్ధిపేట డిగ్రీ కాలేజీలో నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే ఆగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ కింద మరో కాలేజీ మంజూరు కావడంతో, దాన్ని జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీకి మార్చారు. ఈ కళా శాలను కోరుట్లలోని ప్రభుత్వ భవనంలో కొనసాగించారు. అయితే అప్పటి ప్రభు త్వం వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిందే తప్ప దానికి యూనివర్సిటీ గుర్తింపును కల్పించే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు లేక, ఏ యూనివర్సిటీ అటానమస్ కింద పరీక్షలు రాయాలో తెలియని సందిగ్ధం లో విద్యార్థులు కొట్టుమిట్టాడే వారు. ఇలాంటి తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసు కొని కమిటీ వేసి వ్యవసాయ కళా శాలకు కాలేజీ గుర్తింపునకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కమిటీ సిఫారసుల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చ రల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ) ఈ కళాశాలకు గుర్తింపు ఇచ్చింది. ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్,నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతులకు మేలు



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 25 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శు క్రవారం బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో కలసి హజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతితో రైతులకు అన్ని రకాల మేలు జరుగుతుందని, పెండింగ్లో ఉన్న సాదాబైనామా, మోటేషన్ ఫైల్స్ రిజిస్ట్రేషన్, వివిధ రకాల సమస్యలు ఆర్వోఆర్ చట్టం భూభారతి ద్వారా త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. అనంతరం బీర్పూర్ మండలానికి చెందిన ఏడుగురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, బీర్పూర్ తహసీల్దార్ ముంతాజోద్దీన్, ఎంపిడివో, ఎంపివో, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం - కొవ్వొత్తుల ర్యాలీ



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 25 : జమ్మూ కాశ్మీర్లో 26మంది పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిన్న రాత్రి 7గం.కు మారుతి నగర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి మరి యు కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపాసాగర్తో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు పాకిస్తాన్ మిలిటెంట్ల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా దొంతి గోపి, కొయ్యడ వేణు మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం లో తీవ్రవాదులు మతం పేరుతో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలిషి వేసింది, ఈ ఉగ్రవాదు దాటిన ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా భారత్ కు సంఘీభావం తెలిపినప్పటికీ, ఉగ్రవాద నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఐకమత్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైన దని, పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ముందు గానే హెచ్చరించినప్పటికీ కేంద్రంలోని రక్షణ వ్యవస్థ విఘ్నా వ్యవస్థ నిర్లక్ష్యం వహించడం వల్ల సరైన భద్రత ఏర్పాటు చేయకపోవడం పట్ల అమాయక ప్రజలు ముష్కరుల తూటాలకు బలి కావడం జరిగింది, ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పడానికి దేశం లోని ప్రతి పౌరుని రక్తం మరుగుతుం దని, ఇప్పటి కైనా ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించ డానికి భారత్ కు మద్దతు తెలియ జేస్తున్న దేశాలు ముందుకు రాకపోతే భవిష్యత్తులో మరింత నష్టం చూడవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహర్షి, శ్రీకాంత్, అక్షయ్,శ్రీవాస్తవ భాను, సాయి చరణ్,పవన్,నితిన్, గౌతం, తరుణ్, సాయి రెడ్డి,రాహుల్ లడ్డు, సిద్ధార్థ్, రాకేష్, సాయి, రాజేష్ సుబేధరి,వెంకటేష్, సాయిరాం,సాయి కుమార్, డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.